అదేరోజు మధ్యాహ్నం దేవాడ గ్రామం లో గల మండల ప్రజాపరిషత్
పాఠశాలకు ఒక ఫ్యాన్, ఒక వాటర్ ఫిల్టరు బహుకరించాం (4000/-)
ఆగస్టు 11th 2018 లో విశాఖ విమల విద్యాలయం లో చదువుతున్న ఒక
విద్యార్థినికి స్కూల్ ఫీ, పుస్తకాలు మరియు యూనిఫాం నిమిత్తం రూ॥
10,000/- చెయూత నందించాం.
అదేరోజు పిట్టవాని పాలెం గ్రామం లోగల జిల్లా పరిషత్ ఉన్నత
పాఠశాల లోని పాడైన మోటారు పంపును 6000/- రూపాయల
ఖర్చు లో బాగుచేయించి మంచినీటి సమస్యను తీర్చాం అలాగే
రెండుఫ్యాన్లు డొనేట్ చేసాం. పిల్లలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహ
న సదస్సును ఏర్పాటు చేసాం.

జనవరి 5,6 2019. విశాఖపట్నం ఉక్కునగరం లో FIRA 11వ జాతీయ
మహాసభలను రెండురోజులు జరుపుకున్నాం. ఈ సభలకు 20 రాష్ట్రాల
నుండి 60కి పైగా సభ్య సంఘాల నుండి సుమారు 425 మంది ప్రతినిధు
లతో 50 మంది అతిథులతో విజయవంతంగా జరిగింది. 7 సమావేశాల
28 వక్తల ప్రసంగాలు రెండు మేధోమథన చర్చా కార్యక్రమాలు జరిగాయి
FIRA అధ్యక్షుడు నరేంద్ర నాయక్ కు జాతీయ పురస్కారం బహుకరించా
రు. FIRA క్రొత్త కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు.

ఫిబ్రవరి 6, 2019 విశాఖ జిల్లా పెద గంట్యాడ మండలం లోని చినదొడ్డ గ్రామంలో మండల ప్రజా
పరిషత్ పాఠశాలలో 2 సీలింగ్ ఫ్యాన్లు, MD సాహెబ్ పేట గ్రామం లోని
ప్రాథమిక పాఠశాలకు 1 సీలింగ్ ఫ్యాన్ ను మరియు దేశపాత్రుని పాలెం గ్రా
మంలో మండల ప్రజాపరిషత్ పాఠశాల పిల్లలకు 20 స్టీల్ ప్లేట్లు మరియు
40 గ్లాసులు బహుకరించాం.

ఏప్రిల్ 16, 2019, విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలం MD సాహెబ్
పేట ప్రాథమిక పాఠశాల లో 35,000/- రూ॥ల ఖర్చుతో బోరు కు
మోటర్ అమర్చి టాయిలెట్స్ కు నీళ్ళ ట్యాంకు తో పాటు నీటి పైపులైన్లు
కుళాయిలు అమర్చి నీటి సమస్యను పరిష్కరించాం.